# అన్నివర్గాల అభివృద్ధే లక్ష్యం

● కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



కోస్గి పట్టణంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కోస్గి, నవంబర్ 16 : అన్నివర్గాల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన కోస్గి పట్టణంలోని 7, 8, 9, 14 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోని వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సయ్యద్‌పాడ్ నుంచి రామలయం చౌరస్తా వరకు భారీ మహిళలు కార్యకర్తలు నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండలంలోని సర్జఖాన్‌పేటలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ డైరక్టర్ ప్రతాప్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శాసం రామకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరిష, పీఏసీసీఏస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్, కౌన్సిలర్లు శ్రీనివాస్, బాలేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రాజేశ్ నాయకులు వెంకట్‌నర్సింహులు, రాజేందర్ రెడ్డి, ఓం ప్రకాశ్, డీకే రాములు తదితరలు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో గెలిపించాలి

● ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి



ధన్వాడలో ప్రచారం చేస్తున్న స్వాతిరెడ్డి

ధన్వాడ, నవంబర్ 16: తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కొనసాగాలంటే కారుగుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలి పించాలని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి ప్రజలను కోరారు. గురువారం ధన్వాడ మండల కేంద్రంలో మహిళలతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభూత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని తెలిపారు. నారాయణ పేట నియోజకవర్గం అభివృద్ధి కోసం హర్నిశలు కృషి చేస్తున్న ఎస్. రాజేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో మరోసారి గెలిపించాలని కోరారు. కార్యాక్రమంలో జెడ్పీటీసీ విమలమ్మ, పుష్పమ్మ, రాజేశ్వరి, రాధిక, మోనమ్మ, మల్లేశ్వరీ, జమున, లావణ్య, సర్పంచ్ అమరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎం.వెంకట్‌రెడ్డి, నారాయణ స్వామి, పటేల్ నర్సింహులు, టైలర్ శ్రీనివాస్ గౌడ్, శివాజీ, కొండారెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

● ఎన్నికల పరిశీలకుడు బీపీ చౌహాన్

నారాయణపేట, నవంబర్ 16: అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు బీపీ చౌహాన్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో పోలీస్ పరిశీలకుడు బీఎస్ ధ్రువ, వ్యయ పరిశీలకుడు అభిషేక్ దేవల్‌తో కలిసి ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి గొడవలకు తావులేకుండా శాంతి భద్రతలకు భంగం కలుగకుండా అభ్యర్థులు సహకరించాలన్నారు. ఎలాంటి అనుమతులు కావాలన్న ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. పోలీస్ పరిశీలకులు బీఎస్ ధ్రువ మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. కలెక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతి రాజకీయ పార్టీలు బూత్ ఏజెంట్లను నియమించుకోవాలని, ఇంటింటికి స్లిప్పుల పంపిణీలో సహకరించాలన్నారు. ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచార వాహనాలకు, ఇంటింటి ప్రచారం చేసేవారు ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఖతమే..

● 70 ఏండ్లలో చేసింది శూన్యం
● ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

దామరగిద్ద, నవంబర్ 16: కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఖతమేనని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండంలోని లక్ష్మీపూర్, అన్నాసాగర్, ఆశన్‌పల్లి, వత్తుగుండ్లతండా, చాకల్‌వారిపల్లి, ఎల్సాన్‌పల్లి, గడ్రెట్‌పల్లి గ్రామాలలో ఆయన విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు అనంతరం రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమనికి పాటు పడుతుంటే 70 సంవత్సరాల్లో అభివృద్ధిని పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడొచ్చి అభి వృద్ధి చేస్తామని వాగ్దానాలు చేయడం కేవలం అధికారం కోసమేనన్నారు. వారు అధికారంలో ఉన్న కర్ణాటకలో ఎలా ఉందో చూడొచ్చన్నారు. కారుగుర్తుకు ఓటేసి మరో సారీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 50 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీర్ భీమయ్యగౌడ్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, ఎంపీపీ బక్క నర్సప్ప, వైస్ ఎంపీపీ దామోదర్ రెడ్డి, ఎంపీటీసీ కిషన్‌రావు, నాయకులు కేవీఎన్‌కెడ్డి, అంజి పుట్టి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన మరికల్ వాసులతో ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి



దామరగిద్ద మండలంలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి

### అభివృద్ధికి ఆకర్షితులై ..

మరికల్, నవంబర్ 16: నియోజక వర్గంలో ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై గురువారం మండలానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీ కార్యకర్తలు, జేసీబీ అసోసియేషన్, వివేకనంద టైలర్ అసోసియేషన్ సభ్యులు 50 మంది ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖా రెడ్డి, సర్పంచ్ కస్పే గోవర్ధన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీ గోపాల్, బీఆర్ఎస్ నాయకులు కస్పే లక్ష్మయ్య, జగదీశ్వర్, కొండారెడ్డి, లంబడిరాములు, రామస్వామి,గూప నర్సింహులు, సుధాకర్‌గౌడ్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

నారాయణపేట టౌన్, నవంబర్ 16: పట్టణంలో గురువారం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది. పట్టణంలోని 5, 6, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 18 తదితర వార్డులలో కౌన్సిలర్ గురులింగం, బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు శ్రీపాద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివరాంరెడ్డి, బుల్లెట్‌రాజు, వెంకట్రాములు, కార్తీక్, జగదీష్, శేఖర్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి రాజేందర్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు.

### పేట మండలంలో..

నారాయణపేటరూరల్,నవంబర్16ః పేట మండంలోని జిలాల్‌పూర్, చిన్నజట్రం, బోయిన్‌పల్లితండా, భైరంకొండ, శేర్నపల్లి,సింగారం, బండగొండ, అంత్వార్, అప్పక్‌పల్లి,బొమ్మన్‌పాడ్,అప్పిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకుల ఇంటిటి ప్రచారం ముమ్మరంగ కొనసాగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించి కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని అత్యధిక మెజారీతో గెలిపించాలని కోరారు. శేర్నపల్లిలోజెడ్పీటీసీ అంజలి రాములు గ్రామంలో ఇంటిటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు హన్మంతు, గుండప్ప, రవినాయక్, వెంకట్‌నాయక్, కిష్టప్ప, రాజేష్‌గౌడ్ ,విశ్వనాథ్,చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దామరగిద్దలో..

దామరగిద్ద, నవంబర్ 16: మండల కేంద్రంతో పాటు, మద్దెలబీడు, బాపన్‌పల్లి, గడిమున్‌కన్‌పల్లి, ఉడ్మల్‌గిద్ద గ్రామాలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గురువారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి ఎస్ఆర్‌రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ భీమయ్యగౌడ్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఈదప్ప, నాయకులు శరణప్ప, శెట్టి శ్రీనివాస్, తిప్పణ్ణ, శేఖర్, జి సుభాష్, మొగులప్ప, అంజి పుట్టి వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

### మరికల్‌లో..

మరికల్,నవంబర్ 16: మరికల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గతంలో ఏ నాయకుడు చేయలేని ఆభివృద్ధి ఎమ్మెల్యే ఎస్. ఆర్‌రెడ్డి చేశారన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందిచారన్నారు. కారుగుర్తుకు ఓటేసి ఎస్.ఆర్‌రెడ్డిని భారీ మెజర్టీతో గెలిపించాని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు తిరుపతయ్య, యుత్ అద్యక్షులు గొల్లరాజేశ్ యాదవ్, నాయకులు రామస్వామి, కృష్ణయ్య, రామన్‌గౌడ్, కొండారెడ్డి, బసంత్, జగదీశ్, నారాయణ, పుల్లయ్య గౌడ్, కస్పే లక్ష్మయ్య, కస్పే శ్రీనివాసులు, బోండాల మల్లేశ్, శ్రీనివాసులు, చంద్రశేఖర్, నర్సింహులు, హచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మరికల్ మండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### ధన్వాడ లో..

ధన్వాడ, నవంబర్ 16: పేట ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డిని ముచ్చటగా ముడోసారీ గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు గురువారం మండలంలోని తోళ్ళగుట్టతండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈకార్యక్రమంలో గ్రా సర్పంచ్ గోపినాయక్, పాండునాయక్, రామునాయక్, తుఖ్యానాయక్, పూత్యనాయక్, తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దామరగిద్దలో..



కోయిలకొండలో..

### కోయిలకొండలో..

కోయిలకొండ, నవంబర్ 16:మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని చంద్రాసుపల్లి సర్పంచ్ గోపాల్ కోరారు. గురువారం చంద్రాసుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు వివరించారు.